మనోహరం భారతీయ నృత్యవైభవం

విజయవాడ కల్చరల్: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం, దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో దసరా మహోత్సవాల సందర్భంగా కనకదుర్గానగర్‌లోని కళావేదికమీద కళాకారులు ప్రదర్శిస్తున్న నృత్య కార్యక్రమాలు భారతీయ నృత్యవైభవాన్ని చాటుతున్నాయి. శుక్రవారం వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన కళాకారులు పలు సంప్రదాయ నృత్యాలను ప్రదర్శించారు. హైదరాబాద్‌కు చెందిన లావణ్య బృందం కూచిపూడి సంప్రదాయంలో వాగ్గేయకార కీర్తనలకు నృత్యాలను అభినయించారు. వైష్ణవి, వెంకటేశ్వర శాస్త్రి, స్వాతి వాహిని, జి.శైలశ్రీ,దేవవర్షిణి, ఎస్.విజయలక్ష్మి, భాగవతుల వెంకటరామ శర్మ, ఆర్.వాణీకుమారి తమ బృందాలతో కూచిపూడి, భరతనాట్యం తదితర అంశాలలో నృత్యాలు ప్రదర్శించారు. భక్తి సంగీత కార్యక్రమంలో సూరంపల్లికి చెందిన బి.నాగమల్లేశ్వరమ్మ భక్తి గీతాలను, కె.గణేష్‌కుమార్ శాస్త్రీయ సంగీతంలో సంప్రదాయ కీర్తనలను ఆలపించారు. మృదంగ కళాకారిణి కె.జగన్మోహిని లయ విన్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమాలను సాంస్కృతిక కార్యక్రమాల పర్యవేక్షకులు సైదా, గంగాధర్, రామకృష్ణ నిర్వహించారు. నిర్వాహకులు కళాకారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.

జయహో జానపదం



విజయవాడకల్చరల్: వేదగంగోత్రి, గీతాంజలి మ్యూజిక్స్, దామోదర జానపదం, ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జైదుర్గాభవానీ సినీ సంగీత విభావరి పేరతో నిర్వహించిన కార్యక్రమం ఆకట్టుకుంది. దామోదర గణపతిరావు శివ శివమూర్తివి గణనాథా, శివశంకరా, దేవీ రావే దుర్గమ్మరావే తదితర భక్తి గీతాలను ఆలపించారు. డాక్టర్ జయంతి చక్రవర్తి, బీవీ దుర్గారావు, కె.ఉమాబలరాం, కె.దుర్గానాగమణి, రూపాశ్రీ, భక్తి గీతాలను, రుగ్వేదం సోదరీ మణులు అన్నమయ్య సంకీర్తనలను ఆలపించారు. గాయనీ గాయకులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో వేద గంగోత్రి వ్యవస్థాపకుడు జీవీఎస్ఆర్‌పిఎస్ఎస్ వరప్రసాద్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పరపు బలరామకృష్ణమూర్తి, చింతకాయల చిట్టిబాబు పాల్గొన్నారు

కనకదుర్గమ్మకు సంగీత నీరాజనం



విజయవాడకల్చరల్: కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వరంలో శోభకృత్ దసరా మహోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సంగీత విద్వాంసులు శాంతి, మాధురి, సుప్రియ, మానస, నాగవల్లి వీణపై సంప్రదాయ కీర్తనలను ఆలపించారు. నృత్య కార్యక్రమంలో భాగంగా సాయి నిహారిక, యల్లా జోస్యుల అనూరాధ బృందాలు కూచిపూడి సంప్రదాయంలో పలు అంశాలను ప్రదర్శించారు. శ్రీ సుబ్రహ్మణ్య సంగీత సమితి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాల సందర్భంగా సత్యనారాయణపురంలోని సంస్థ కార్యాలయంలో సంగీత సభను నిర్వహించారు. సంగీత సమితి విద్యార్థినులు ప్రణవి, లిఖిత, జయశ్రీ, శివప్రియ, చిట్టా దీపక్ వీణ సంగీత కచేరి, చిట్టా కార్తీక్ సంప్రదాయ కీర్తనలను ఆలపించారు.

మధురంగా సాగిన సినీ సంగీత విభావరి



విజయవాడ కల్చరల్: రాగలహరి ఆధ్వర్యంలో దసరా మహోత్సవాల సందర్భంగా గాంధీనగర్ కొతా పూర్ణానందం కళావేదిక మీద శనివారం నిర్వహించిన భక్తి సంగీతం, వాణీ జయరాం మ్యూజికల్ నైట్, గాయనీ గాయకులకు ఆత్మీయ సత్కార కార్యక్రమం నిర్వహించారు. మల్లాది స్వాతి, అయ్యప్పన్ ఆధ్వర్యంలో గాయనీ గాయకులు అయ్యప్పన్, వడ్డాది సూర్యకామేశ్వరి భక్తి గీతాలను, దండు చంద్రశేఖర్, ఆదిరాల జయప్రభ, చరణ్, సయ్యద్ ఆలీ, డేవిడ్‌రాజు వాణీజయరాం గీతాలను ఆలపించారు. వివిధ రంగాలకు చెందిన దావులూరి వీరభద్రరావు, చింతకాయల చిట్టిబాబు, బీవీ వీరభద్రరావు, ఇస్రాయెల్, పవన్, డేవిడ్ రాజుతో పాటు గాయనీ గాయకులను ఆత్మీయంగా సత్కరించారు.

నిత్యపారాయణీయ గ్రంథం దేవీ భాగవతం

విజయవాడ కల్చరల్: నిత్యపారాయణీయ గ్రంథం దేవీ భాగవతమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మల్లాది రామనాథ శర్మ అన్నారు. శృంగేరీ పీఠాధిపతి భారతీ తీర్థ మహాస్వామి 70వ జన్మదినం సందర్భంగా దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో దేవీ భాగవతం అంశంగా ఆయన ప్రసంగించారు. శక్తి రూపం కనులకు కనిపించేది కాదని అది సర్వజగత్తులో నిక్షిప్తమై వుంటుదన్నారు. కార్యక్రమంలో ధర్మాధికారి శిష్టా హనుమత్ ప్రసాద్ నిర్వహించారు.

దసరా ఉత్సవాల్లో క్యూలైన్ల పరిశీలన

లబ్బీపేట(విజయవాడతూర్పు): మూల నక్షత్రం సందర్భంగా అమ్మవారిని సామాన్య భక్తులు త్వరగా దర్శనం కల్పించేలా మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం ఆయన కొండ కింది భాగం నుంచి క్యూలైన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తుల రద్దీని క్రమపద్ధతిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే భక్తుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు అక్కడే ఉన్న అధికారులను సమాయత్తం చేశారు. మరుగుదొడ్లు, ఆలయ పరిసర ప్రాంతాలు, రోడ్లు, క్యూలైన్‌లు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. నిరంతరం క్యూలైన్‌లో ఉన్న భక్తులకు తాగు నీరు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. విజయ దశమి వరకూ అధికారులందరూ వారికి కేటాయించి స్థలాల్లో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశించారు. నగరంలోని సీతమ్మ వారిపాధాలు, శనీశ్వర స్వామి ఆలయం, దుర్గా ఘాట్, పద్మావతి ఘాట్, భవానిపురం పున్నమి ఘాట్‌లను శుక్రవారం ఉదయం కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సిబ్బంది తో కలిసి పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఘాట్లో పారిశుద్ధ్యాన్ని నిర్వహించేందుకు ఆదేశాలిచ్చారు.

ఘనంగా జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్ట



జ్ఞాన సరస్వతి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న భక్తులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: స్థానిక ఇందిరానగర్‌లోని శ్రీసత్య సాయిబాబా మందిర ప్రాంగణంలో జ్ఞాన సరస్వతి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. విగ్రహ దాతలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, మాధవి దంపతులచే వేదపండితులు విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ముందుగా అష్టోత్తర శతనామాలతో పాదుకా పూజ, శాంతి హోమం జరిగింది. సత్య సాయిబాబా సేవా సమితి జిల్లా కన్వీనర్ కొమరగిరి చంద్రశేఖర్, హనుమాన్‌జంక్షన్ శాఖ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, కోడూరుపాడు మాజీ సర్పంచ్ గరికపాటి రామకృష్ణ, బాలవికాస అధ్యాత్మిక సమితి జిల్లా కోఆర్డినేటర్ సాయిజ్యోతి పాల్గొన్నారు.

సరస్వతిదేవికి ప్రత్యేక పూజలు



సరస్వతిదేవికి పూజలు నిర్వహిస్తున్న సబ్ రిజిస్ట్రార్ తదితరులు

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం కానుమోలులోని జెడ్పీ హైస్కూల్‌లో ఉన్న సరస్వతి అమ్మవారికి మూలా నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం విశేష పూజలు చేశారు. విగ్రహ దాతలు కళ్లేపల్లి నారాయణరావు, లక్ష్మీ దంపతులతో పాటు కానుమోలు సబ్ రిజిస్ట్రార్ ఎం.వెంకటేశ్వరరావు సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడివాడ సర్వేయర్ శ్రీనివాస్, దస్తావేజు లేఖరి నరహరిశెట్టి గంగాధరరావు, విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు అక్కినేని రాఘవేంద్రరావు, చింతయ్య, ఏసుబాబు, వెంకటేశ్వరరావు, వెంకట రంగారావు పాల్గొన్నారు.

సరస్వతీ... నమస్తుభ్యం...



సరస్వతీదేవిగా జగదాంబ అమ్మవారు



ప్రొద్దుటూరులో సరస్వతీదేవిగా కాశీ అన్నపూర్ణాదేవి



కంకిపాడు సరస్వతీదేవి అలంకారంలో వాసవీ మాత



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు



పోరంకిలో సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు



ప్రొద్దుటూరు శివాలయంలో అర్ధనారీశ్వర అలంకరణలో కాశీ విశ్వేశ్వరస్వామి



నున్న శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో సరస్వతి దేవిగా అమ్మవారు



ఉయ్యూరు శివాలయంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే పార్థసారథి



రామవరప్పాడులో సామూహిక అక్షరాభ్యాసం

కంకిపాడు: సరస్వతీ..నమస్తుభ్యం...అంటూ భక్తులు చదువుల తల్లికి విశేష పూజలు నిర్వహించారు. చామంతులతో అమ్మవారికి పూజలు చేసి తరించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూలానక్షత్రం రోజైన శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కంకిపాడు, ఈడుపుగల్లు, ప్రొద్దుటూరు శివాలయాలు, కంకిపాడు ఆర్యవైశ్య కల్యాణ మండపం, కోలవెన్ను, మంతెన, మద్దూరు, తదితర గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో భక్తులు అమ్మవారిని ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. సరస్వతీ దేవికి విద్యార్థులు విశేష పూజలు చేసి చదువులు ప్రసాదించమని వేడుకున్నారు.

అర్ధనారీశ్వర అలంకారం

దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని ప్రొద్దుటూరు శివాలయంలో కాశీ విశ్వేశ్వరస్వామికి అర్ధనారీశ్వర అలంకరణ చేశారు. లింగాకృతికి ఒకవైపు పరమశివుడు, మరోవైపు పార్వతీ అమ్మవారు దర్శనమిచ్చేలా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

ఉయ్యూరు: దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉయ్యూరు శ్రీ జగదాంబ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొన్నారు. సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ సిహెచ్ కుటుంబరాజు, ఈఓ సురేష్‌బాబు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే పార్థసారథికి స్వాగతం పలికారు.

విజయవాడరూరల్‌లో ...

విజయవాడరూరల్: నున్న శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు సామూహిక కుంకుమార్చన చేశారు. అనంతరం తీర్థప్రసాదముల వితరణ జరిగింది. చెరువు సెంటర్లోని శ్రీదుర్గాదేవి దేవస్థానంలో అమ్మవారికి సరస్వతీదేవిగా అలంకారం చేయగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకొన్నారు. చినకంచిలో వేంచేసియున్న శ్రీకామాక్షి అమ్మవారికి సరస్వతీదేవిగా భక్తులు అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. పి.నైనవరం గ్రామంలో శ్రీశివనాగేంద్రస్వామి ఆలయంలో మూలా నక్షత్రం రోజున ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అంబాపురం గ్రామంలో శ్రీకనకదుర్గ దేవస్థానంలో అమ్మవారికి సరస్వతీదేవి అలంకారం చేసి విశేషంగా పూజలు నిర్వహించారు. అమ్మవారు పుట్టిన రోజు కావడంతో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

పోరంకిలో ...

పెనమలూరు: దసరా శరన్నవరాత్రులు మండల పరిధిలో ఘనంగా జరుగుతున్నాయి. వివిధ ఆలయాలలో అమ్మవారిని సరస్వతిదేవిగా శుక్రవారం పూజించారు. పోరంకి శ్రీనివాసనగర్‌లోని షిర్డీ సాయిబాబా మందిరంలో అమ్మవారిని సరస్వతిదేవిగా అలంకరించారు. గోసాల వైకుంఠపురంలో కనకదుర్గ అమ్మవారి ఆలయం, యనమలకుదురులో లాకుల వద్ద ఉన్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం, తాడిగడప కార్మికనగర్‌కట్టపై అమ్మవారి ఆలయం, పోరంకి శ్రీనగర్‌కాలనీలో శ్రీరామాలయం, పెదపులిపాక గ్రామంలోని శ్రీ విజయరాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారు సరస్వతిదేవిగా పూజలందుకున్నారు. విద్యార్థులకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం చండీహోమం చేశారు. మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించారు.

శ్రీజ్ఞానసరస్వతిదేవి

గన్నవరం: దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. స్థానిక శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీజ్ఞానసరస్వతీదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. విద్యార్థులచే శ్రీలక్ష్మీహయగ్రీయ, శ్రీసరస్వతీదేవి మూల మంత్ర సహితంగా హోమం నిర్వహించారు. స్థానిక శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు భక్తులచే పూజలందుకున్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. శ్రీగాయత్రిదేవి మందిరంలో చండీ హోమం నిర్వహించారు.

సామూహిక అక్షరాభ్యాసం

రామవరప్పాడు: విజయవాడరూరల్ మండలం రామవరప్పాడు శ్రీ వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలా నక్షత్రం పురస్కరించుకుని అమ్మవారు సరస్వతీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అమ్మవార్లకు కుంకుమార్చన, నీరాజనం మంత్రపుష్పం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులకు సామూహిక ఉచిత అక్షరాభ్యాసాలు జరిగాయి. దేవస్థానం వారిచే పూజా ద్రవ్యాలు, పలక బలపంలు అందజేశారు.

ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

కలెక్టర్ రాజాబాబు



తాడిగడప సురక్ష శిబిరంలో మందులు అందజేస్తున్న కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే పార్థసారథి



కంకిపాడు జగనన్న సురక్షలో రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి



చిక్కవరం సురక్ష శిబిరంలో మందులు అందజేస్తున్న ఎంపీపీ అనగాని రవి

పెనమలూరు: నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధి కార్మికనగర్‌లో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పేదలు వైద్యానికి ఎంతో ఖర్చు చేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉండేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి పేదలు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడకూడదని జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 317 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి దాదాపు 1.70 లక్షల మందికి టోకెన్లు ఇచ్చి వైద్య పరీక్షలు చేశారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్యం, శస్త్ర చికిత్సలకు రిఫరల్ ఆస్పత్రులకు పంపి వైద్యం అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అభివృద్ధి – సంక్షేమం రెండు కళ్లు: ఎమ్మెల్యే పార్థసారథి

జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు అని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. వైద్య సిబ్బందిని ఇంటింటికీ పంపి వారి ఆరోగ్య సమస్యలు గుర్తించి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. 7రకాల ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే పార్థసారథి పేదలకు మందులు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన చిరుధాన్యాల స్టాల్‌ను పరిశీలించి రుచిగా ఉన్నాయని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి జె.గీతాబాయ్, తాడిగడప కమిషనర్ ఎన్.ప్రకాశరావు, అసిస్టెంట్ కమిషనర్ అభినేష్, తహసీల్దార్ కట్టా వెంకట శివయ్య, వైద్య శాఖ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు గొడవర్రులో జగనన్న ఆరోగ్య సురక్ష

కంకిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం గొడవర్రు గ్రామంలో నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ మేరుగు విజయచంద్రశేఖర్ తెలిపారు. గ్రామంలోని జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో జగనన్న సురక్ష ఉదయం 9గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు. ఎమ్మెల్యే పార్థసారథి కార్యక్రమానికి హాజరై వైద్యసేవలను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

కంకిపాడులో....

కంకిపాడు: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలందరికీ ఆరోగ్యసేవలు అందుతున్నాయని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. కంకిపాడు-3 సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. వైద్యులు డాక్టర్ సుధా ప్రసూజ, డాక్టర్ సుందర్‌కుమార్, ఆప్తాలమిక్ ఆఫీసర్ వివి రాజేష్‌కుమార్‌తో కూడిన వైద్య బృందం సేవలు అందించింది. ఎమ్మెల్యే పార్థసారథి ఆరోగ్య సురక్షలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ రామినేని రమాదేవి, అగ్రిబోర్డు చైర్మన్ విజయ్‌బాబు, సీహెచ్‌సీ చైర్మన్ మేదండ్రావు కుటుంబరావు, ఓంకారం, ఎంపీడీఓ పి.అనూష, తహసీల్దార్ పీఎస్‌వీ ప్రసాద్, ఈఓ రామకృష్ణ పాల్గొన్నారు.

చిక్కవరంలో...

గన్నవరం రూరల్: ప్రజలందరికి నాణ్యమైన వైద్యం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అనగాని రవి అన్నారు. చిక్కవరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైద్యం ఉచితంగా, నాణ్యంగా అందించటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని, సహకార బ్యాంకు అధ్యక్షుడు బోయపాటి మురళీకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు మోరం నాగరాణి, చిలకపాటి దుర్గా, డాక్టర్ హిమబిందు, స్పెషలాఫీసర్ ఆర్.వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సత్యకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు నసీరున్నిసా, నాగపద్మావతి, కార్యదర్శి మారుతీ ప్రసాద్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు

రామవరప్పాడు: ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలు నాణ్యమైన వైద్య సేవలు పొందుతున్నారని గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు అన్నారు. విజయవాడరూరల్ మండలం ప్రసాదంపాడు ఏపీ సీడ్స్ ప్రాంగణంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. వైద్య శిబిరంలో సుమారు 1000 మందికి పైగా వైద్య సేవలు పొందారు. జెడ్పీటీసీ కాకర్లమూడి సువర్ణరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ అంజనీకుమారి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, నిడమానూరు సర్పంచ్ శీలం రంగారావు, మాజీ ఉపసర్పంచ్ కమల్‌రాజు, ఎంపీటీసీ సభ్యుడు దూరు రత్నం, సొసైటీ అధ్యక్షుడు సాదం వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

బాబాకు కనకాంబరాలతో లక్ష నామార్చన

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆంధ్రా షిర్డీ ముత్యాలంపాడు శ్రీషిరిడీ సాయిబాబా మందిరంలో షిర్డీసాయినాథుని 105వ పుణ్యతిథి మహోత్సవాలు శుక్రవారం ఆరోరోజుకు చేరుకున్నాయి. బాబావారికి విశేషంగా లఘున్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకం, పంచసూక్త పఠనం జరిగింది. క్షీరం, చెరకు రసంతో బాబాకు అభిషేకం చేసి కనకాంబరాలతో లక్ష నామార్చన చేశారు. లోక కల్యాణార్థం మందిర కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి దంపతులు సాయినాథ, లక్ష్మీనారాయణ హోమం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు బాబాను దర్శించుకుని భక్తి శ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది.



బాబాకు పూజలు చేస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి













విద్యుత్ పొదుపు చర్యలు తీసుకోవాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న విద్యుత్‌శాఖ ఈఈ కృష్ణనాయక్

ఉయ్యూరు: విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ కృష్ణనాయక్ సూచించారు. పట్టణంలోని తోట్లవల్లూరు రోడ్డులో విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. కృష్ణనాయక్ మాట్లాడుతూ విద్యుత్ పొదుపు, ఇంధన పొదుపు ఆవశ్యకతను వివరించారు. భవిష్యత్ తరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా చేయాలని తెలిపారు. సహజ వనరులను పరిరక్షించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏడీలు రామకృష్ణ, నాగేశ్వరరావు, ఏఈలు నాగమల్లేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

గోసాలలో పేకాటరాయుళ్లు అరెస్టు

పెనమలూరు: గోసాలలో పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాటరాయుళ్లను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పెనమలూరు సీఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం గోసాల శివారు వైకుంఠపురంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద రూ.23,320 సొమ్ము స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

చోరీ ఘటనపై కేసు నమోదు

గన్నవరం: మండలంలోని బుద్దవరం గ్రామంలో తాళం వేసివున్న ఇంటిలో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన సాదరబోయిన చిన్నకొండయ్య కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల ఊరు వెళ్లారు. ఈ నెల 18న తిరిగి వచ్చిన వీరికి ఇంటి తలుపులు తీసి లోపల వస్తువులు చిందరవందరగా పడి ఉండడం గమనించారు. ఇంటిలో భద్రపరిచిన రూ.10 వేలు నగదు, బంగారు చెవి రింగులు, సెల్‌ఫోన్ కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. ఘటనపై క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





























